గురువారం । తెలంగాణ
28 మే 2026

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి

కడ్తాల్ మండల కేంద్రంలో విఓఏల ధర్నాకు మద్దతు

అమనగల్లు, మే 27(నినాదం):తెలంగాణ రాష్ట్రంలో వీఓఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి డిమాండ్ చేశారు. కడ్తాల్ మండల కేంద్రంలో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (వీఓఏలు) చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఆయన బుధవారం హాజరై, వారికి పూర్తి మద్దతు ప్రకటించారు. లక్ష్మీ నరసింహారెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వీఓఏలు ఎంతో శ్రమిస్తున్నారని కొనియాడారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం ఆలస్యం చేయడం సరికాదన్నారు. వీఓఏల వేతనాలు 20,000 వరకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జిఓ నెం:58కి సవరణలు చేయాలని మరియు గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వివోఏలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని, పరిష్కారమయ్యే వరకు పార్టీ తరపున మద్దతు కొనసాగుతుం దని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్లను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో మండల అధ్యక్షురాలు కవిత, మండల ప్రధాన కార్యదర్శి ప్రమీల,మండల జ్యోతి, వివోఏలు చంద్రశేఖర్,వినోద్, లావణ్య, వనిత, శైలజా, మండల పరిధి లోని వీఓఏలు, నాయకులు మాదారం గణేష్ గౌడ్ గుర్లకుంట రవి నాయక్, గురిగల్ల రామచంద్రయ్య,కోసిక యాదయ్య,ముస్లి మహేష్, సిద్దిగారి వెంకటేష్,మాధారం మహేష్ గౌడ్,గుడెపు మహేష్,జర్పుల పాండు నాయక్,రాజు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

కూలి డబ్బులు ఇవ్వనందుకే పెయింటింగ్ కాంట్రాక్టర్ హత్య

జవహర్ నగర్, మే 27 (నినాదం): కూలి డబ్బులు ఇవ్వకుండా బూతులు తిడుతూ నీవు ఏం చేసుకుంటావో చేసుకో అనడంతోనే తోటి పని వాళ్ళ అవమానం భరించలేక పెయింటింగ్ కాంట్రాక్టర్ను హత్య చేశారు. ఈ కేసులో నిందితుడిని పట్టుకుని బుధవారం పోలీసులు రిమాండ్ కు తరలించారు. ఈ ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దొండ తోటలో చోటు చేసుకుంది. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దొండ తోటలో ఇంట్లో ఈనెల 22న దుర్వాసన వస్తుందని స్థానికులు పోలీసులకు తెలపగా వారు ఘటనా స్థలానికి వెళ్ళగా కుళ్ళిపోయిన మృతదేహం కనిపించగా హత్య చేయబడిందని పోలీసులు భావించిన విషయం తెలిసిందే. జవహర్ నగర్ ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం జవహర్ నగర్ లోని అంబేద్కర్ నగర్లో దొండ తోటలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం గోరకపూర్ కు చెందిన పెయింటింగ్ కాంట్రాక్టర్ అనిల్ కుమార్ (43)పనివాళ్లతో కలిసి నివసిస్తుండేవారు. అతని వద్ద రాజపుత్ అజయ్ రాయ్ అలియాస్, జీనత్ (30) రోహితులు పెయింటింగ్ కార్మికులుగా పనిచేసేవారు. ఈనెల 18న పనివాళ్లతో కలిసి అనిల్ కుమార్ ఓ దావత్ కు వెళ్లి మద్యం తాగి ఇంటికి వచ్చారు. పనిచేసిన డబ్బులు ఇవ్వాలని 8000 ఇంటికి పంపాలని అజయ్ రాయ్ అనిల్ కుమార్ ను అడిగాడు. ఈ క్రమంలో మద్యం మత్తులో ఉన్న అనిల్ కుమార్ నీవు ఏం చేసుకుం టావో చేసుకోపో నేను ఇలానే తిడతా

నీకు కూలీ డబ్బులు ఇవ్వనంటూ బూతులు తిట్టాడు. దీంతో కోపోద్రి క్తుడైన అజయ్ రాయ్ రోహితులు అనిల్ కుమార్ను చేతులతో కొట్టి పక్కనే ఉన్న కర్రతో తలపై వీపు భాగంలో బలంగా కొట్టాడు. అనిల్ కుమార్ అక్కడికక్కడే కూలిపోయాడు. అనిల్ కుమార్ మరణించాడు అని తెలుసుకున్న వారు అక్కడి నుంచి పరారయ్యారు.అనిల్ కుమార్ సెల్ఫోన్ను అజిత్ రాయి తీసుకొని వెళ్ళాడు.అనిల్ కుమార్ ఫోన్లో సిమ్ వేయడంతో సిగ్నల్స్ ఆధారంగా పట్టుకొని విచారించగా జరిగిన విషయం ఒప్పుకున్నారు. అజిత్ రాయ్ ను బుధవారం రిమాండ్ కు తరలించామని తెలిపారు. మరో నిందితుడు రోహిత్ కోసం గాలిస్తున్నామన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి నిత్య కళ్యాణం

హుజూర్ నగర్ (మఠంపల్లి) మే 27 (నినాదం): శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు బుధవారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హోమములు జరిగినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభచార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజనేయ చార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. దేవాలయం అన్నదానంలో 110మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

అకాల వర్షంతో అన్నదాతకు అశ్రుధార.. తడిసిన ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనాలి

లారీల కొరత వల్లే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు
✓డిసిందనే సాకుతో తరుగు (కటింగ్) పెడితే ఊరుకోం
రైతులకు అండగా సీపీఎం పోరాటం
మండల కార్యదర్శి తాడూరి రవీందర్

కొమురవెల్లి మే 27 (నినాదం) : కొమురవెల్లి మండలంలో మంగళవారం కురిసిన అకాల వర్షం అన్నదాతల గుండెల్లో గుబులు రేపింది చేతికొచ్చిన పంటను అమ్ముకుందామని ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం వర్షార్పణం కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని అయినాపూర్ గ్రామంలో గల ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సీపీఎం పార్టీ బృందం సందర్శించింది. వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులను పరామర్శించారు. సీపీఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం, రవాణా జాప్యం వల్లే రైతులకు ఈ గతి పట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారుఐకేపీ కేంద్రాల వద్ద సకాలంలో లారీలు అందుబాటులో ఉంచక పోవడం వల్లే ధాన్యం బస్తాలు రోజుల తరబడి అక్కడే మూలన పడ్డాయి. నిన్న కురిసిన అకాల వర్షానికి ఆ ధాన్యమంతా తడిసిపోయింది. ఈ నష్టానికి అధికారుల సమన్వయ లోపమే కారణం ధాన్యం తడిసిందనే సాకుతో కొర్రలు పెడుతూ క్వింటాకు కటింగ్ (తరుగు) విధిస్తే సహించేది లేదు. తడిసిన ప్రతి ధాన్యపు గింజనూ ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. **వెంటనే లారీలను పంపాలి:** కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి తక్షణమే తగినన్ని లారీలను రప్పించాలి. రవాణా ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి. రైతులకు భరోసా కల్పించాలి అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు ఉల్లంపల్లి సాయిలు, సున్నం యాదగిరి, కానుగుల రాజు, పాకనాటి బాలు స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఆమనగల్లు అభివృద్ధిపై మునిసిపల్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు!

ఆమనగల్లు, మే 27(నినాదం): ఆమనగల్లు మునిసిపల్

చైర్మన్ పత్య నాయక్ నేనావత్ అధ్యక్షతన పురపాలక సంఘ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించి త్రాగునీరు, మురుగు కాల్వల నిర్మాణం, వీధి దీపాలు, ట్విన్ బిన్స్ కొనుగోలు వంటి కీలక అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. వైస్ చైర్పర్సన్ గీతా ఆచారి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొని పట్టణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

నాణ్యమైన మందులను ప్రజలకు విక్రయించాలి

మెడికల్‌షాప్‌ను ప్రారంభించిన సర్పంచ్ వీరలక్ష్మి పాపయ్య

హుజూర్ నగర్ (మఠంపల్లి) మే 27 (నినాదం): నాణ్యమైన మందులను ప్రజలకు విక్రయించాలని మఠంపల్లి సర్పంచ్ ఏసు మల్ల వీరలక్ష్మి పాపయ్య అన్నారు. మఠంపల్లి మండల కేంద్రంలో శ్రీ వాసవి మెడికల్ షాపును బుధవారం ఉప సర్పంచ్ కొత్తపల్లి శౌరితో కలిసి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఒకటవ వార్డు సభ్యులు వల్లపు దాస్ జోష్, మాజీ ఎంపీపీ మల్లికంటి అంజమ్మ బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రమళ్ళ హుస్సేన్, దేవ దానం పాల్గొన్నారు. ఈ షాప్ సిఎస్ఐ చర్చి అతి సమీపంలోనే ప్రధాన రహదారిలో ఏర్పాటు చేయడం జరిగిందని ప్రొప్రైటర్ కర్నే వెంకన్న తెలిపారు.

నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి
కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహా రెడ్డి

ఆమనగల్లు, మే 27(నినాదం): కడ్తాల్ మండల పరిధిలో నిన్న రాత్రి కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ఆదుకోవాలని కడ్తాల్ గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహా రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కడ్తాల్ మండల పరిధిలోని పలు దెబ్బతిన్న మామిడి తోటలను పరిశీలించి, నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహా రెడ్డి మాట్లాడుతూ సంవత్సరమంతా కష్టపడి, పెట్టుబడులు పెట్టి చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు, బలమైన ఈదురు గాలులు ముంచేయడంతో మామిడి కాయలు నేలరాలాయి. దీంతో రైతులు

కోలుకోలేని విధంగా నష్టపోయారు. ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులకు ఈ ప్రకృతి వైపరీత్యం మరింత శాపంగా మారిందని అన్నారు. ప్రభుత్వం అలసత్వం వీడి వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి, మండల వ్యాప్తంగా దెబ్బతిన్న మామిడి తోటల నష్టాన్ని అంచనా వేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతి మామిడి రైతుకు ఎకరాకు ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని, నేలరాలిన కాయలను అమ్ముకోవడానికి రైతులకు రవాణా సౌకర్యం మరియు మార్కెట్లో మద్దతు ధర లభించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కష్టాల్లో ఉన్న అన్నదాతలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకొని ధైర్యం కల్పించాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, బాధిత రైతులు పాల్గొన్నారు.

నాగులకుంట అన్నాయికుంటలకు
భద్రత కరువు

తూములు తెరిచిన కొందరు గుర్తు తెలియని వ్యక్తులు

వృధా అవుతున్న సాగునీరు తహసిల్దార్‌కు ఫిర్యాదు

అమరచింత, మే 27, (నినాదం): అమరచింత మునిసిపాలిటీ పరిధిలోని నాగులకుంట అన్నాయికుంట లకు భద్రత కరువైంది. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు ఈ రెండు కుంటలు నిండాయి. ఈ కుంటలను కబ్జా చేసిన కొందరు గుర్తు తెలియని రైతులు కుంటలతోములు తెర వడంతో సాగునీరు అంతా వృధా అవుతుంది. రైతులు లక్ష్మీనారాయణ, చంద్రన్న మరి కొంతమంది రైతులు ఇలాంటి ఘటనకు పాల్పడిన బడా రైతులపై చర్యలు తీసుకోవాలని తహసిలార్ రవికుమార్ ను కోరారు. గత కొన్ని రోజులుగా ఈ వివాదం జిల్లా కలెక్టర్ పరిధిలో ఉంది అయినప్పటికీని కబ్జా చేసిన రైతులు అధికారులను లెక్కచేయకుండా దోమలను తెరవడంతో ఈ గుంటలపై ఆధారపడి రైతులు ప్రతి సంవత్సరం నష్టపోతున్నారు. ఇప్పటికైనా అబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని అన్నయ్య కుంట మీద ఆధారపడ్డ

టీడీపీకి పూర్వ వైభవం

-పార్టీ బలోపేతానికి శ్రేణులంతా సమిష్టిగా కృషి చేయాలి
-ప్రజా సమస్యలపై పోరాటాలే లక్ష్యం
టీడీపీ మర్రిగూడ మండల అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్

మునుగోడు,మే27(నినాదం): మునుగోడు నియోజకవర్గం.మర్రిగూడ మండలంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని టీడీపీ మండల అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ హయాంలోనే గ్రామీణ ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయని, ఆ ప్రజాదరణను తిరిగి దక్కించుకునేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన పార్టీ బలోపేతం.మండలంలోని ప్రతి గ్రామంలోనూ తెలుగుదేశం పార్టీకి బలమైన క్యాడర్ ఉందన్నారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు విస్తృతంగా పర్యటిస్తామని తెలిపారు. నాయకులను సమన్వయం చేసుకుంటూ, పార్టీ కమిటీలను పటిష్టం చేస్తామన్నారు. నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ నాయకత్వం పార్టీ సిద్ధాంతాల పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. తెలంగాణలో తెలుగుదేశం ప్రభుత్వం లేకపోయినా పార్టీని నమ్ముకుని పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి తెలుగుదేశం పార్టీ ని గుండెల్లో పెట్టుకొని పూజించే నికార్సైన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అలాగే పార్టీని నమ్ముకుని ఉన్నారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలతో పాటు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామని మండలంలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. నిరుద్యోగ, రైతు, సంక్షేమ సమస్యలపై ప్రజల పక్షాన నిలబడి పోరాడతామని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెస్తామని అన్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే ప్రతి కార్యకర్తకూ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దోమల వెంకన్న యాదవ్ భరోసా ఇచ్చారు. మండలంలో టీడీపీ జెండాను ఎగురవేయడమే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా, సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన కోరారు.

దుర్భర పరిస్థితులు కల్పించిన కాంగ్రెస్ మట్టి కొట్టుకుపోతుంది

దాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలమైంది
మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, మే 27 (నినాదం): రైతులకు దుర్భర పరిస్థితులును కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం మట్టి కొట్టుకుపోతుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు.బుధవారం పెద్దమందడి మండలంలోనిపలు గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి మనిగిళ్ళ గ్రామంలోరైతులతో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం చెందిందని,దీంతో రైతుల ఆవేదన, హరిగోస వర్ణనాతీతంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత చర్యలకు పాల్పడుతుందని ఆయన మండిపడ్డారు. వరి ధాన్యం కొనుగోళ్లలో అధికారులు, ప్రభుత్వంనిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని, సకాలంలో యూరియా ఇవ్వకుండా, కరెంటు సరఫరాలోలోపం, కొనుగోళ్లలో జాప్యం వల్ల రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని ప్రభుత్వంపై భారం పడకుండా ఉంటుందని రేవంత్ రెడ్డి కుట్రపన్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీల వైఫల్యం వల్ల రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు నీటిపాలయ్యాయని గుర్తు చేశారు.గత ప్రభుత్వంలో కేసీఆర్ దాన్యం కొనుగోలు చేసిన వారం రోజుల లోపే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశారని చెప్పారు. నేడు రేవంత్ పాలనలో రైతులు ధాన్యాన్ని అమ్ముకోవడానికి నెలలుగా వేచి చూడాల్సిన వస్తుందని దుయ్యబట్టారు. రైతుల ఉసురుతాకి ప్రభుత్వం ఆగం కాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, రైతు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వేణు యాదవ్, కుమార్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

అమరచింత, మే 27, (నినాదం): బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఈద్గా ప్రాంగణం, ప్రార్థనా స్థలాలను మునిసిపల్ కమిషనర్ చికినే శశిధర్ బుధవారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్యం, చెత్త తొలగింపు తదితర మౌలిక సదుపాయాలను అధికారులు సమకూర్చినట్లు కమిషనర్ తెలిపారు. అలాగే పారిశుధ్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రార్థనా ప్రాంగణాలను శుభ్రపరిచినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పట్టణ ప్రజలకు, ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీడ్ పండుగ ప్రేమ, త్యాగం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొంటూ ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఈ తరం మహిళలకు స్ఫూర్తి ప్రదాత రమాబాయి అంబేద్కర్

-మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ రాజారాం ప్రకాష్

వనపర్తి ప్రతినిధి, మే 27 (నినాదం) ఈ తరం మహిళలకు స్ఫూర్తి ప్రదాత, మానవతా మూర్తి రమాబాయి అంబేద్కర్ అని మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్, ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ 91వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నవభారతరాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అర్ధాంగిరమాబాయి అంబేద్కర్ మహాసాధ్వి త్యాగశీలి అని కొనియాడారు. కష్టకాలంలోఅంబేద్కర్ మహనీయునికి ఆమె కష్టపడి పనిచేసి వచ్చిన డబ్బులతో విదేశాల్లోఉన్నత విద్య చదువుకోవడానికి అంబేద్కర్ కు సహకారం అందించిందని చెప్పారు.కడుపు నింపుకోవడానికి కూలి పని చేస్తూ పిడకలు అమ్ముకొని రమాబాయి జీవనంకొనసాగించిందని అన్నారు. భర్త ఆశయ సాధనలో కళ్ళ ముందు కన్న బిడ్డలుఒక్కొక్కరు మరణిస్తున్న కన్నీటిని కడుపులో దాచుకొని అంబేద్కర్ నుచదివించి ప్రపంచ జ్ఞానిగా మార్చిన రమాబాయి మహిళలకు స్ఫూర్తి దాత అనిఅన్నారు. అంబేద్కర్ ప్రపంచ మేధావి కావడానికి రమాబాయి కృషి, పట్టుదల, శ్రమఎంతో ఉందని చెప్పారు. భారత రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా పాలకులు అమలు చేస్తే రాజ్యాంగాన్ని సవరించవలసిన అవసరం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు గిరి రాజా చారి, నాయకులు బాలేమియా, చింతకుంట కుర్మయ్య,నరసింహ, చిన్న రాములు, కావలి బాలస్వామి, వెంకటేష్, గాలిముడి రాములు,నాగమ్మ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు .

రైతు దీక్షలో పాల్గొన్నా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మర్రి జనార్దన్ రెడ్డి



కల్వకుర్తి మే 27 (నినాదం) వంగూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహా రైతు ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లు ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అన్నారు ,కాంగ్రెస్ పార్టీ అధికారంలో బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది. కేసీఆర్ మళ్ళీ సీఎం కావడం ఖాయమని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని రైతులకు మోసం చేస్తున్నారని, తెలంగాణలో రైతులకు గోనె బస్తాలు లేక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని,దుంధుభి వాగు నుండి అక్రమ ఇసుక రవాణాకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సహకరిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా కాదు మైనర్‌బాలికలకు భరోసా కల్పించాలని అన్నారు, అనంతరం తాసిలార్ కార్యాలయానికి రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గణేష్ రావు,పోకల మనోహర్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి,మండల నాయకులు నరేందర్ రావు, వెల్దండ మండల మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జోగయ్య, నిరంజన్,సర్పంచ్ కొండల్ యాదవ్,స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరంజన్,అన్ని గ్రామాల సర్పంచ్లు నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

త్యాగమూర్తి... మాత రమాబాయి అంబేద్కర్

ఆమె సేవలు త్యాగం సహనం సేవా భావానికి నిలువెత్తు నిదర్శనం: జవహర్ నగర్ బిజెపి అధ్యక్షులు కమలాకర్.



జవహర్ నగర్, మే 27 (నినాదం): త్యాగం సహనం సేవా భావానికి నిలువెత్తు నిదర్శనం త్యాగమూర్తి మాత రమాబాయి అంబేద్కర్ అని జవహర్ నగర్ బిజెపి అధ్యక్షులు కలికోట కమలాకర్ అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ బాలాజీ నగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ బాబు ఆధ్వర్యంలో బుధవారం మాత రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలికోట కమలాకర్ తదితరులు హాజరై మాత రమాబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి వందనం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత ప్రయాణంలో మాత రమాబాయి పాత్ర అత్యంత విశిష్టమైనది అన్నారు. భారతదేశానికి ఆమె చేసిన సేవ యావద్దేశం గుర్తుంచుకుంటుందని, అంబేద్కర్ విద్యాభ్యాసం ,సామాజిక పోరాటం, దేశ సేవలో ముందుకు సాగేందుకు రమాబాయి ఎన్నో కష్టాలు భరించి తన కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూ ఆయనకు అండగా నిలిచారని కొనియాడారు. త్యాగం సహనం సేవా భావానికి ప్రతిరూపమే మాత రమాబాయి అని ఆమె సమాజానికి ఆదర్శ మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి చంద్రపురి కాలనీ అధ్యక్షులు కర్లపూడి జోగారావు, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి, డాక్టర్ యాదగిరి, ముచ్చర్ల యాదగిరి, దయాకర్, సాయి, క్రాంతి, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ కార్పోరేషన్‌కు ఇచ్చినన్ని నిధులు ఏ జిల్లాకు ఇవ్వలే..
ఈసారి ఓరుగల్లు కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరాల్సిందే

బీజేపీ కార్యకర్తలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు

హనుమకొండ, మే 27, (నినాదం): రాష్ట్రంలోనీ కార్పొరేషన్లలో వరంగల్ కార్పొరేషన్ కు ఇచ్చిన నిధులను ఏకార్పొరేషన్ కి ఇవ్వలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్నగర శివారులోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో బుధవారంనిర్వహించిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలు పటిష్టంగా ఉన్నాయి కాబట్టే నాటి ఇద్దరు ఎంపీల నుండి మొదలైన బిజెపి ప్రస్థానం వరుసగా మూడుసార్లు అధికారంలోకి రాగలిగిందన్నారు. ఇదే క్రమంలో బెంగాల్, త్రిపుర వంటి కమ్యూనిస్టుల, టీఎంసీ కంచు కోటలనుబద్దలు కొట్టి దేశంలోని 21 రాష్ట్రాలలో బిజెపి అధికారంలోకి రావడంజరిగిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు బీఆర్ఎస్ పట ప్రజలు విశ్వాసం కోల్పోయారు అన్నారు. అందుకే ఈసారి రాష్ట్రంలో బీజేపీకి ఓటేసి గెలిపించాలనే ఆలోచనలో ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ఆగ్రహంతోఉన్నార న్నారు. వడ్ల కొనుగోళ్లు లేక రైతులు కల్లాల వద్ద అవస్థలు పడుతున్నకష్టాలను కళ్లారా చూశానన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ, అమృత్ 1, 2 కింద కేంద్రం వరంగల్ కార్పొరేషన్ కుపెద్ద ఎత్తున నిధులిచ్చిందనీ అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద మరో రూ.4600 కోట్ల నిధులు మంజూర య్యాయని తెలిపారు. ఇవిగాకుండా కోచ్ ఫ్యాక్టరీ, మెగా టెక్స్టైల్ పార్క్, జాతీయ రహదారుల నిర్మాణం సహా పెద్ద ఎత్తున కేంద్రంనిధులిచ్చిందనీ ఆయన పేర్కొన్నారు. కరీంనగర్ లో స్మార్ట్ సిటీ నిధులను వినియోగించుకుని అభివృద్ధి చేస్తే, వరంగల్ లో మాత్రం స్మార్ట్ సిటీనిధులన్నీ డైవర్ట్ అయ్యా అని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే కార్పొరేషన్‌లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. ఇలాంటి సమస్యలపై ఉద్యమాలు చేయడంలో వరంగల్ బీజేపీ నాయకులు వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు.వరదలొస్తే హంటర్ రోడ్, కాజీపేట పరిసరాల్లోని రాంపూర్ డంపింగ్ యార్డ్ (ల్యాండ్‌ఫిల్) చుట్టుపక్కల గ్రామా ల ప్రజల పాలిట శాపంగా మారిందన్నారు.నగర పరిధిలో ముఖ్యంగా వరంగల్ వెస్ట్, ఈస్ట్ నియోజకవర్గాల్లో వేలాది మందిఅర్హులైన పేదలకు ఇప్పటికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించలేదనీ ఆయనఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పూర్తయిన ఇండ్లు కూడా పంపిణీకి నోచుకోకపేద ప్రజలు అద్దె ఇళ్లలో మగ్గుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ఇచ్చిన "ఇందిరమ్మ ఇండ్ల" హామీ కూడా క్షేత్రస్థాయిలో పూర్తికాలేదు అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంకోసం కార్యకర్తలు కార్యాచరణపై కరపత్రాలు ముద్రించి ఇంటింటికి పంపిణీచేయాలన్నారు. కేంద్రం నిధులిస్తున్నా గత బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నాయో ఆ కరపత్రాల్లో వివరించాలనీ సూచించారు. కేంద్రం ఏయే స్కీంకు ఎన్ని నిధులిస్తుందనే వివరాలును కూడాకరపత్రాల్లో పొందుపర్చాలన్నారు. రాష్ట్రంలో బిజెపికి ఒక్కసారిఅవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని అదేవిధంగా కార్పొరేషన్‌అభివృద్ధికి కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తానన్నారు. ప్రభుత్వంఇచ్చిన హామీలను విస్మరించిన విషయంలో కార్యకర్తలు ఉద్ధృతంగా ఉద్యమాలు చేయాలనీ ఆయన పిలుపునిచ్చారు.